94406 62699 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2019-21



త్వరలో మీముందుకు రానున్న
'ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుల కాంటాక్ట్ బుక్‌లెట్'
రాజధాని వార్తలు ప్రత్యేక సంచిక ఫోన్ : 9440662699

# రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

కేవలం 1000 రూపాయలకే



విజయవాడ బందర్ రోడ్డులో ఆధునిక సౌకర్యాలతో ఏసి మీటింగ్ హాలు ఏర్పాటు చేయడం జరిగింది. కేవలం 1000 రూపాయలకే ఇందులో 60 మందితో సమావేశాలు జరుపుకోవచ్చును. ఫోన్: 94406 62699

అమరావతి సంపుటి : 4 సంచిక : 46, పేజీలు 4, వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 19 - ఆదివారం 25 ఆగస్టు, 2019
Amaravati Volume : 4 Issue : 46, Pages 4, Rate : 2.00 ANDHRA PRADESH CAPITAL'S FIRST TELUGU WEEKLY Monday 19 - Sunday 25 August, 2019

వివరాలు 2లో...

'టీటీడీకి తక్కువ ధరకే బియ్యం'

వివరాలు 3లో...

సంక్రాంతి లోపు పార్టీ ప్రకటన?

వివరాలు 4లో...

పోలవరం రివర్స్ టెండర్ నోటిఫికేషన్ జారీ

వివరాలు 4లో...

ఆటోనగర్‌లో అవినీతి

# ఇండియా బిజినెస్ కౌన్సిల్లో సీఎం జగన్

రాజధాని వార్తలు, డెస్క్ :

- వాషింగ్టన్ డీసీలో ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్రెడ్డికి ఘనస్వాగతం
- అవినీతి రహిత, పారదర్శక ప్రభుత్వం మాది
- పరిశ్రమలు పెట్టాలనుకుంటే ఒకే ఒక్క దరఖాస్తు చాలు...అన్నీ మేం చూసుకుంటాం చేయూతనిస్తాం, కావాల్సినవి సమకూరుస్తాం యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్లో ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్
- చరిత్రాత్మక మెజార్టీని వైయస్. జగన్సాధించారు : అమెరికాలో భారత రాయబారి హర్షవర్దన్
- వైయస్.జగన్ బలమైన నాయకత్వం అమెరికాతో బంధాన్ని బలోపేతం చేస్తుంది: రాబ్ ష్రోడర్, యూఎస్ ఛాంబర్‌ఆఫ్ కామర్స్

పరిశ్రమలకు పెట్టాలనుకునేవారికి రెడ్డేపిజం అడ్డంకులు తమ ప్రభుత్వంలో ఉండబోవని ముఖ్యమంత్రి వైయస్.జగన్ స్పష్టంచేశారు. తమ ఉంటుందని సీఎం అన్నారు. వారికి చేయూతనిచ్చి నడిపించడమే కాదు, పరిశ్రమలకు అవసరమైన భూములు, కరెంటు, నీరు సమకూర్చిపెడుతుందని వివరించారు.

అమెరికా రాజధాని వాషింగ్టన్డీసీలో యూఎస్ ఛాంబర్‌ఆఫ్ కామర్స్ కీలక సమావేశానికి సీఎం హాజరయ్యారు. అక్కడ భారత రాయబారి హర్షవర్దన్ ష్రింగ్లాతో సీఎం సమావేశమై ముఖాముఖి చర్చలు జరిపారు. యూస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ రౌండ్టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశాల సముద్ర తీరం ఉందని, కొత్తగా పోర్టులు నిర్మిస్తున్నామని, వీటిలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. డీశాలినేషన్, మెట్రోరైళ్లు, బకింగ్హాం కాల్వ పునరుద్దరణ, ఎలక్ట్రికల్ బస్సులు, వ్యవసాయ స్థిరీకరణ, నదుల అనుసంధానం, వ్యవసాయ రంగంలో పరిశోధనలు, వ్యవసాయ ఉప్పత్తులకు మార్కెటింగ్ విస్తరణ, ఆక్వా ఉత్పత్తులకు మార్కెట్ విస్తృతిలో అపార



రాష్ట్రంలో ఎవరైనా పరిశ్రమలు పెట్టాలనుకుంటే కేవలం ఒకే ఒక్క దరఖాస్తు నింపితే సరిపోతుందని, తన కార్యాలయమే దగ్గరుండి అన్ని పనులూ చేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఇన్వెస్ట్మెంట్ ప్రమోషన్ అండ్ మానిటరింగ్ అథారిటీ (ఇప్మా) పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడిదారులకు చేదోడువాదోడుగా అవకాశాలున్నాయని చెప్పుకొచ్చారు. నాణ్యత, అధిగ దిగబడులు సాధించడానికి తాము చేసే ప్రయత్నాల్లో భాగస్వాములు కావాలని సీఎం విజ్ఞప్తిచేశారు. తాము ప్రాధాన్యతలుగా చెప్పున్న రంగాలన్నింటిలో పర్యావరణ హితం ఉంటుందన్నారు. ఏ రాష్ట్రానికైనా కేంద్ర ప్రభుత్వ సహాయం

- మిగతా 2 లో



గవర్నర్ ఎట్‌హోం తేనీటి విందులో పాల్గొన్న ముఖ్యమంత్రి, అధికారులు...

వార్త 2లో




# ఉగ్ర కృష్ణమ్మ



వారధి బిడ్జి వద్ద



ప్రకాశం బ్యారెజీ వద్ద



లింగాయపాలెం లంకలో వరద నీరు



రాయపూడి కస్తాల దిబ్బ



పులిగడ్డ వద్ద ప్రవహిస్తున్న నీరు

**రాజధాని వార్తలు, అమరావతి :** దుర్గమ్మ చెంతన కృష్ణమ్మ మహోగ్రరూపం దాల్చింది. ఎగువ నుంచి ప్రకాశం బ్యారేజీలోకి వస్తున్న వరద ఉధృతి పెరుగుతోంది. శుక్రవారం సాయంత్రం ఆరు గంటలకు బ్యారేజీలోకి 7.76 లక్షల క్యూసెక్కుల (67.05 టీఎంసీల) ప్రవాహం రావడంతో అంతే స్థాయిలో వరదను దిగువకు విడుదల చేస్తున్నారు. రాత్రికి బ్యారేజీలోకి 8 లక్షల క్యూసెక్కుల వరద రావడంతో కృష్ణా, గుంటూరు జిల్లాల్లో హైఅలర్ట్ ప్రకటించారు. ఎగువ నుంచి వస్తున్న వరదను ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రజలు ముంపు బారిన పడకుండా రక్షించేందుకు కృష్ణానదిపై జలవనరుల శాఖ డ్రోన్‌లను మోహరించింది. వరదను ఎప్పటికప్పుడు విశ్లేషించడానికి డ్రోన్‌లను వినియోగిస్తున్నారు. ప్రకాశం బ్యారేజీలోకి ప్రవాహం 3.99 లక్షల క్యూసెక్కులు దాటితే మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. శుక్రవారం సాయంత్రం ప్రవాహం 5.66 లక్షల క్యూసెక్కులను దాటడంతో రెండో ప్రమాద హెచ్చరికను ఎగుర వేశారు.

**వరదలో చంద్రబాబు నివాసం**

కృష్ణా నదీ గర్భంలో మాజీ సీఎం, ప్రతిపక్ష నేత చంద్రబాబు నివాసం ఉంటున్న అక్రమ కట్టడాన్ని వరద చుట్టుముట్టింది. దీన్ని కప్పిపుచ్చుకునేందుకు హై సెక్యూరిటీ జోన్‌లోని తన ఇంటిపై డ్రోన్‌లతో నిఘా వేశారంటూ చంద్రబాబు ట్వీట్‌లపై ట్వీట్‌లు చేశారు. రాజకీయ లబ్ధి కోసం టీడీపీ నేతలు రాద్ధాంతం చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రకాశం బ్యారేజ్‌పై ద్విచక్ర వాహనాలను మాత్రమే అనుమతిస్తున్నారు. సెక్రటేరియట్, హైకోర్టుకు వెళ్లేవారు కనకదుర్గ వారధి నుంచి వెళ్లాల్సి ఉంటుంది. పవిత్ర సంగమం వద్ద హారతి కార్యక్రమాన్ని వరద కారణంగా తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

**అక్రమ కట్టడాలను చుట్టుముట్టిన ప్రవాహం**

ప్రకాశం బ్యారేజీ వద్ద వరద అంతకంతకు పెరుగుతుండడంతో ఎగువన కృష్ణా కరకట్ట ప్రాంతంలో గురువారం ఉదయమే అక్రమ కట్టడాల్లోకి వరద నీరు ప్రవహించింది. దీన్ని అడ్డుకునేందుకు అక్రమ నిర్మాణదారులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. వరద గ్రౌండ్ ఫ్లోర్లను ముంచెత్తడంతో పాటు భవనాల చుట్టూ నీరు చేరడంతో గోడలు బీటలు వారుతున్నాయి. దిగువ ప్రాంతంలో 10.537 మీటర్ల (దాదాపు 33 అడుగులు) ఎత్తులో నీరు ప్రవహించడంతో కృష్ణానగరేలో నిర్మించుకున్న ఇళ్లలోకి నీరు చేరింది. కొన్నిచోట్ల ఇళ్లు పూర్తిగా మునిగాయి. ప్రకాశం బ్యారేజీ నుంచి మహానాడు వెళ్లే రోడ్డులో నీళ్లు ప్రవహిస్తాయని అంచనా వేస్తున్నారు. అధికారులు నిరంతరం వరద ఉధృతిని పర్యవేక్షిస్తున్నారు.

**జలదిగ్బంధంలో రాజధాని గ్రామాలు..**

కృష్ణమ్మ వహోగ్రరూపం దాల్చడంతో లంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అమరావతి మండలం పెదమద్దూరు గ్రామంలోకి నీరు చేరింది. విజయవాడ - అమరావతి మధ్య రాకపోకలు స్తంభించాయి. అమరావతి-క్రోసూరు మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. రాజధాని ప్రాంతం తుళ్లూరు మండలంలోని పలు లంక గ్రామాలు నీట మునిగాయి. కొల్లూరు మండలం పెసర్లంక-అరవింద వారధి సమీపంలో గండి పడటంతో రోడ్డు కోతకు గురైంది. అరవిందవారిపాలెంలో గండి పడటంలో పలు గ్రామాల్లోకి నీరు చొచ్చుకొచ్చింది. చిలుమూరు లంక, సుగ్గులంక,ఈపూరి లంక, చింతర్లక, పెసరలంక, పెద లంక, ఆవులవారిపాలెం, గాజుల్లంక గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పొతార్లంక, తిప్పలకట్ట, తోకల వారిపాలెం,కిష్కింద పాలెం, జువ్వలపాలెంలో పంట పొలాల్లోకి నీరు చేరాయి.

**6,180 ఎకరాల్లో పంట నష్టం**



తాళ్ళాయపాలెం పుష్కర ఘాటులోని వరద నీరు





మాజీ ముఖ్యమంత్రి నివాసం, హెల్తి ప్యాడ్ వద్ద పరిశీలనా చెస్తున్న మంగళగిరి ఎమ్మెల్యే ఆర్‌కె

- మిగతా 2 లో

# యువత మెల్కోండి




**రాజధాని వార్తలు, గుంటూరు :** యువత ఎక్కువ సమయం సినిమాలు, ఫోన్ల వెనుక పరుగేడుతూ సమాజాన్ని పూర్తిగా మరిచిపోయారని మనకి తెలిసిందే. అంటే మనమే తప్పు చేసినట్టు భావించాలి. యువతకి స్ఫూర్తిగా సంపత్ అనే యువకుడు మాత్రం సమాజం కోసం ఎదో చెయ్యాలని తపన పడ్డాడు. ఒక్కడే ఎం చేయగలనని చాల రోజులు ఆలోచించి చైల్డ్ ఎడ్యుకేషన్ మీద పని చేయాలని భావించాడు. ఈ ఆలోచనతో సౌత్ ఇండియా మొత్తం క్యాంపెయిన్‌గా తిరగాలని నిర్ణయించుకొని వెంటనే ఆలోచనని కార్యరూపం దాల్చాడు. హుటాహుటిన ఒక మోటార్ సైకిల్ కొనుక్కొని విశాఖపట్నం నుంచి మొత్తం 5 వేల కిలోమీటర్స్‌నీ పూర్తిచేసి గత సోమవారం తిరిగి విశాఖపట్నంకి చేరుకున్నారు. లెట్స్‌లివ్ చారిటబుల్ ట్రస్ట్ యజమానిగా చైల్డ్ ఎడ్యుకేషన్ క్యాంపైన్ నిర్వహించి ఎంతో మంది అభినందనలు పొందాడు. ఎన్నో చోట్ల పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో వివరించాడు. ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్న ఆయన తపనకు ప్రజలు ఆయన్ని గౌరవించారు. మొత్తం ఐదు రాష్ట్రాల్లో ఐదు వేల కిలోమీటర్లు పయనించి క్యాంపైన్ విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన ట్రస్ట్ లోని కొంతమంది మిత్రులు ఆయనను అభినందించారు.

- కిరణ్ కుమార్



రాజధాని వార్తలు కలం

# ఆందోళనలో రాజధాని రైతులు, వ్యాపారస్థులు

పాలకుల ప్రాజెక్టులు, ప్రణాళికల వల్ల ప్రజలకు మేలు జరగాలి కాని వారికి నష్టం కల్గించకూడదు. ముఖ్యంగా రాజధాని అమరావతి ప్రాంత రైతులు గత టీడీపీ ప్రభుత్వ ఆకర్షణీయమైన ప్రణాళికలతోను లేక మసిపూసి మారేడు కాయచేసో, లేక కొంత మంది బడా బాబులు కొనుగోళ్లు చేసో దాదాపు 33 వేల ఎకరాలను రాజధాని నిర్మాణం పేరిట భూ సమీకరణల ద్వారా తీసుకున్నారు. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేవలం మూడు సంవత్సరాలలో రైతులకు ఇంటి, వ్యాపార ప్లాట్లు ఇచ్చి వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. అంటే ప్లాట్లకు కావలసిన మౌలిక సదుపాయాలైన నీరు, కరెంట్, రోడ్డు, డ్రైనేజీ, ఇంటర్‌నెట్ లను కల్పిస్తామన్నారు. ఆనాటి మాటలను రైతులు నమ్మి తమ పొలాలను ప్రభుత్వానికి ఇచ్చారు. కానీ గత ప్రభుత్వం పేపర్‌పై రైతులకు ప్లాట్లు కేటాయించింది. కాని మౌలిక సదుపాయాలను కల్పించలేదు. కొంత మేరకు ప్రధాన రోడ్డును నిర్మించారు. అలాగే క్రాస్‌రోడ్డులు వేయలేదు.దాంతో రైతులు తమ ప్లాట్లకు వెళ్లే దారి లేదు. కనీసం రోడ్డైనా వేసి ఉంటే రైతులు తమ ప్లాట్లను తామే అభివృద్ధి పరచుకునే వారమని పలువురు వాపోతున్నారు. అంతేకాకుండా మూడు పంటలు పండిన భూములను గత ప్రభుత్వానికి ఎందుకిచ్చామా అని తమలోతామే భాదపడుతున్నారు. అయితే చాలా తక్కువ మంది రైతులు తమ పొలాలను రాజధాని భూ సమీకరణలో ఇవ్వలేదు. వారు ప్రస్తుతం వాటిని సాగు చేసుకుంటున్నారు. భూములిచ్చిన రైతులకు, గత ప్రభుత్వం ప్రకటించిన కౌలును ఇటీవల అధికారంలోకి వచ్చిన వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుందో అని వేచి ఉన్నారు. అత్యంత సారవంతమైన భూములకు ఎకరానికి రూ.50 వేలు, తక్కువ పంటలు పండే పొలాలకు రూ. 30 వేలు సంవత్సరానికి ఇవ్వవలసి ఉంది. దీంతో పాటు ప్రతి సంవత్సరం 5 శాతం కలిపి ఇవ్వవలసి ఉంది. దీనిపై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని రైతులు వేచి ఉన్నారు. కొంత మంది రైతులైతే తమ భూములను వెనక్కు ఇచ్చేయాలని కోరుకుంటున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అప్పటి ప్రతిపక్షనేత జగన్ మోహన్ రెడ్డి తాను అధికారంలోకి వచ్చాక రాజధాని రైతులకు భూములు తిరిగి ఇచ్చేస్తానన్న విషయం రైతులకు గుర్తుంది. ఏదిఏమైనా రాజధాని నిర్మాణ విషయంలో ఒక స్పష్టమైన విధాన ప్రకటన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తారని రైతులు, వ్యాపారస్థులు వేచి ఉన్నారు. అలాగే ఇప్పటి వరకు రాజధానిలో ఎస్‌ఆర్‌ఎం, విఐటి యూనివర్శిటీలు స్థాపించారు. వాటిలో స్థానికులకు ఉద్యోగాలు ఇప్పించవలసిందిగా రాజధాని వాసులు కోరుకుంటున్నారు. వ్యాపారస్తులు అమరావతిలో భూములు కొనుక్కొని, వ్యాపార స్థలాలను పొందిన అనేక మంది చిన్న, పెద్ద వ్యాపారస్థులు తమకు కూడా స్పష్టత ఇవ్వాలని కోరుకుంటున్నారు. గత రెండు నెలల నుండి రాజధానిలో అనేక పనులు ఆగిపోవటం తెలిసిందే. దీంతో వ్యాపారాల కొరకు పొందిన స్థలాల రేట్లు రోజు రోజుకూ పడిపోవడంతో వారు కూడా ఆందోళనతో ఉన్నారు. సబ్‌కమిటీ రిపోర్టు త్వరగా రాగానే అమరావతి రాజధాని నిర్మాణ విషయంలో ముందడుగు పండుతుందని ఆశతో ఉన్నారు. ఏదిఏమైనా గత టీడీపీ ప్రభుత్వం చెప్పింది చేసినట్లయితే ఈ రోజు రాజధాని అమరావతి లో రోడ్లు ఉండేవి. రైతులు తమ ప్లాట్లను తామే అభివృద్ధి చేసుకుంటానికి అవకాశం ఉండేది. ఆధునిక దేశాలయినా అమెరికా, కెనడాలో లాగా మన పాలకులు 'చెప్పింది చేసే లాగా' పటిష్ట చట్టాలు చేసి అమలు చేస్తే అభివృద్ధి ఫలాలు అందరికి అందే అవకాశం ఉంది.

## ఇండియా బిజినెస్ కౌన్సిల్లో సీఎం జగన్

(మొదటిపేజీ తరువాయి)

అవసరమేనని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలతో తమకు చక్కటి సంబంధాలున్నాయని చెప్పుకొచ్చారు.

యూఎస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అంతర్జాతీయ వ్యవహారాల సీనియర్ వైస్ ప్రెశిడెంట్ రాబ్ ఫ్రోడర్ మొదట ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఇటీవల ఎన్నికల్లో వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఘనవిజయాన్ని ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్లో ఏర్పడ్డ బలమైన నాయకత్వం అమెరికా ఆంధ్రప్రదేశ్ మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందన్నారు. 5 ట్రిలియన్ ఎకానమీ చేరుకోవాలన్న భారత్ ఆకాంక్షకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని వ్యాఖ్యానించారు. ఆరోగ్యరంగాన్ని గాడిలోపెడుతున్నామని, ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిని పెద్ద ఎత్తున అభివృద్ధిచేస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవవనరులను అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని వెల్లడించారు.

తర్వాత రాయబారి హర్షవర్ధన్ మాట్లాడుతూ గడచిన ఎన్నికల్లో వైయస్.జగన్ ఘన విజయం సాధించారని, ఇంత మెజార్టీ రావడం చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ సంస్థలు, వ్యాపారవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ సరైన రాష్ట్రమని హర్షవర్ధన్ పేర్కొన్నారు.

అంతకుముందు ముఖ్యమంత్రి స్పెషల్ చీఫ్ సెక్రటరీ పీవీ రమేష్ కొన్ని కీలక అంశాలను వివరించారు. విద్యుత్ ఒప్పందాల పునఃసమీక్షతో విద్యుత్ పంపిణీ సంస్థలు నిలదొక్కుకుంటాయని, తద్వారా పరిశ్రమలపై విద్యుత్ ఛార్జీల భారం తగ్గుతుందని వివరించారు. గోదావరి కృష్ణా నదుల అనుసంధానం, కడపలో స్టీల్‌ప్లాంట్, కోస్తాతీరంలో రిఫైనరీ ప్రాజెక్టు, బకింగ్హాం కెనాల్ పునరుద్ధరణ తదితర కీలక ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలుగా చేసుకుందని పి.వి.రమేష్ వివరించారు. తన పాదయాత్రద్వారా గౌరవ ముఖ్యమంత్రి 2.2 కోట్ల మంది ప్రజలను స్వయంగా కలుసుకుని, సమగ్ర మానవాభివృద్ధికి అవసరమైన అంశాలను గుర్తించి, వాటిని అమలుచేస్తున్నారని వివరించారు. దివంగత ముఖ్యమంత్రి ప్రారంభించిన ఆరోగ్యశ్రీని సీఎం మరింత విస్తృతపరిచారని వివరించారు. అవినీతి రహిత, పారదర్శక ప్రభుత్వాన్ని అందించడానికి సీఎం వైయస్.జగన్ అనేక చర్యలు తీసుకున్నారని చెప్పారు. కాంట్రాక్టుల్లో, ప్రభుత్వ కొనుగోళ్లలో అత్యుత్తమ పారదర్శకత విధానాలు ప్రవేశపెట్టారని ప్రతినిధులకు వివరించారు. వారంరోజుల పర్యటనకోసం ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్మోహన్‌రెడ్డి వాషింగ్టన్ డీసీ చేరుకున్నారు. అక్కడి కాలమానం ప్రకారం ఉదయం 8:30 గంటల ప్రాంతంలో (భారత కాలమాన ప్రకారం శుక్రవారం సాయంత్రం 6గం.లు) వాషింగ్టన్డీసీలోని డల్ఇస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి (Dulles International Airport ) చేరుకున్నారు. ఎయిర్పోర్టులో భారత రాయబార కార్యాలయ సీనియర్ అధికారులు అరుణిష్ చావ్లా, నికాంత్ అవహద్ ముఖ్యమంత్రిగారికి స్వాగతం పలికారు. టీటీడీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు భూమన కరుణాక ర్ రెడ్డి, చెవిరెడ్డి, తెలుగు సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## చంద్రబాబు ఇంటికి నోటీసులు

**రాజధాని వార్తలు, గుంటూరు :** వరద ముంపు నేపథ్యంలో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లి వీఆర్వో ప్రసాద్ శనివారం నోటీసులిచ్చారు. వరద ముప్పు కారణంగా ఇప్పటికే కరకట్టను ఆనుకొని ఉన్న 32 ఇళ్లకు నోటీసులు ఇచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా చంద్రబాబు నివాసానికి నోటీసులివ్వడానికి వెళ్లిన వీఆర్వోను ఇంట్లో ఎవరు లేరంటూ



సెక్యూరిటీ సిబ్బంది లోపలికి అనుమతించకుండా బయటనే నిలిపివేశారు. సెక్యూరిటీ సిబ్బందితో మాట్లాడిన వీఆర్వో వెంటనే ఇళ్లు ఖాళీ చేయాలని సూచించినట్లు తెలిపారు.

**నీట మునిగిన పంటలు**

ఎగువ నుంచి వస్తున్న వరదలతో గుంటూరు జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల పంటలు నీట మునిగాయి. దాచేపల్లి మండలం రామపురం, మాచవరం మండలంలోని రేగులగడ్డ, అచ్చంపేట మండలం మదిపాడు, గింజపల్లి,జీడిపల్లి, తాండువాయి,చల్లగరిగ, దామర్ల, కోడూరు గ్రామాల్లో పత్తి, మిరప పంటలు పెద్ద ఎత్తున నీట మునిగాయి. అదే విధంగా కొల్లిపొర మండలం పాత బొమ్మువానిపాలెం, అన్నవరపులం, కొల్లూరు మండలం ఆవులవారిపాలెం, పెసర్ల, పోతారం, జువ్వలపాలెం,ఈపురు తదితర గ్రామాల్లో అరటి, పసుపు, తమలపాకు పంటలకు పెద్ద ఎత్తున పంటనష్టం వాటిల్లింది.

## 'టీటీడీకి తక్కువ ధరకే బియ్యం'



**రాజధాని వార్తలు, తిరుపతి :** ఆల్ ఇండియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో తిరుమల ప్రత్యేక అధికారి ఏవీ ధర్మారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌లో కిలో రూ. 45 గల బియ్యాన్ని రైస్ మిల్లర్లు టీటీడీకి రూ.38 కు అందిస్తున్నారని తెలిపారు. అలాగే ఈ రోజు సమీక్ష అనంతరం కిలో బియ్యం ధరను మరో రూపాయి తగ్గించినట్లు వెల్లడించారు. దీంతో టీటీడీకి 3 నెలలకు 15 లక్షల రూపాయలు ఆదా అవుతుందన్నారు. ఇంత వరకు బియ్యాన్ని కొనుగోలు చేస్తునట్లు తెలిపిన ధర్మారెడ్డి.. బియ్యం కొనుగోలును దశల వారిగా తగ్గించి విరాళాలు పెంచాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌ను కోరారు. ఆల్ ఇండియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ శ్రీవారి అన్నప్రసాదం కు 375 క్వింటాల బియ్యాన్ని విరాళంగా అందించినట్లు తెలిపారు.

## భారత్ ముంగిట మరో ముప్పు : మాయావతి

**లక్నో:** నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలపై ఇప్పటికే ఆందోళన నెలకొని ఉండగా, ఇండియాకు ఇప్పుడు ఆర్థిక మందగమనం పెనుముప్పుగా పరిణమించనుందని బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి శనివారంనాడు ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితితో వ్యాపారులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, కొందరు ఆత్మహత్యలకు కూడా వెనుకాడటం లేదని ఆమె వాపోయారు. 'నిరుద్యోగిత, పేదరికం, ద్రవ్యోల్బణం, నిరక్షరాస్యత, ఆరోగ్యం, ఒత్తిళ్లు, హింస, తదితరాలపై దేశంలో విస్త ృతంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడు ఆర్థిక మందగమనం మరో ముప్పుగా పరిణమిస్తోంది. ఫలితంగా దేశం విలవిల్లాడుతోంది' అని మాయావతి ఓ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## ముంపు గ్రామాల్లో పర్యటిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

**రాజధాని వార్తలు, కృష్ణా :** కృష్ణానది వరదల నేపథ్యంలో జగ్గయ్యపేట మండలంలో ముంపుకు గురైన రావిరాల, వేదాద్రి, ముక్త్యాల గ్రామాలలో ప్రభుత్వ విప్ సామనేని ఉదయభాను శనివారం పర్యటించారు. రావిరాల గ్రామంలో వరద బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ముంపుకు గురైన వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటలను పరిశీలించారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేశీంద్రాలను, మెడికల్ క్యాంప్‌లను సందర్శించి అధికారులతో మాట్లాడారు.

ఉదయభాను తన సొంత ఖర్చుతో వరద బాధితులకు అల్పాహారం, భోజనాలు ఏర్పాటు చేశారు. ఆయన కుమారులు వెంకట కృష్ణ ప్రసాద్, ప్రశాంత్ బాబులు సైతం ముంపు గ్రామాలను సందర్శించి ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఈ సందఠరేగా ఉదయభాను మాట్లాడుతూ వరదల వల్ల ఇళ్ళు కోల్పోయిన వారిని ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని తెలిపారు. వ్యవసాయశాఖ అధికారులతో విచారణ చేయించి పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా



సాయం అందిస్తామని ఉదయ భాను అన్నారు.

ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్షించడం జరిగిందని, అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ నష్ట నివారణ చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. అలాగే వైయస్సార్ సీపీ పార్టీ శ్రేణులు వరద ముంపుకు గురైన గ్రామాలలోని ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని ఉదయభాను పిలుపునిచ్చారు. రావిరాలలో వరద ముంపు బాధితులకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు పులిహోర పొట్లాలు పంపిణీ చేశాయి.

# ఉగ్ర కృష్ణమ్మ

(మొదటిపేజీ తరువాయి)

గుంటూరు జిల్లాలో పసుపు, కంద, అరటి, కూరగాయలు, బొప్పాయి, నిమ్మ రైతులు తీవ్రంగా నష్టపోయారు. దాచేపల్లి, అచ్చంపేట, అమరావతి మండలాలో పత్తి, మిరప నీట మునిగాయి. దుగ్గిరాల మండలం వీర్లపాలెం, పెదకొండూరు, గొడవర్రు గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి.

**కృష్ణాలో 12 గ్రామాలు మునక**

కృష్ణా జిల్లాలో వరదల వల్ల అనేక గ్రామాలు ముంపునకు గురయ్యాయని, ప్రాణ నష్టం జరగకుండా యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టామని కలెక్టర్ ఏఎండీ ఇంతియాజ్ మీడియాకు తెలిపారు. వరదలపై సమాచారం, సహాయం కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 1077, కంట్రోల్ రూం ఫోన్ నెం. 08672-252847 (మచిలీపట్నం), 0866-2574454 (విజయవాడ), ఫైర్ కంట్రోల్ రూం 9100108101 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటిదాకా 2,939 హెక్టార్లలో వరి, 1,398 హెక్టార్లలో ఉద్యానవన పంటలు, 20 హెక్టార్లలో సెరీకల్చర్ పంటలకు నష్టం వాటిల్లిందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. సందర్శకులు ప్రకాశం బ్యారేజీ వద్ద అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగర పోలీసు కమీషనర్ సీహెచ్ ద్వారకా తిరుమలరావు సూచించారు. వరదల కారణంగా ఎక్కడైనా సమస్యలు తలెత్తితే 100 లేదా 0866 - 2579999 నంబర్లలో సంప్రదించాలని, 7323909090 నంబర్‌కు వాటప్స్ చేయాలని సూచించారు.

**ఎగువన ప్రవాహం తగ్గుముఖం**

పశ్చిమ కనుమల్లో వర్షాలు తెరిపి ఇవ్వడంతో ఆల్మట్టి, నారాయణపూర్‌లలోకి వస్తున్న వరద ప్రవాహం శుక్రవారం సాయంత్రానికి కాస్త తగ్గింది. ఆల్మట్టిలోకి 4.5 లక్షల క్యూసెక్కులు వస్తుండగా అంతేస్థాయిలో దిగువకు వదులుతున్నారు. నారాయణపూర్‌లోకి 4.8 లక్షల క్యూసెక్కులు వస్తుండగా అంతే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. క ృషా?, తుంగభద్ర నుంచి శ్రీశైలంలోకి 8.05 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా 8.18 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు.

**సాగర్ గేట్లన్నీ ఎత్తివేత**

నాగార్జున సాగర్‌లోకి 6.32 లక్షల క్యూసెక్కుల ప్రవాహం రాగా 7.12 లక్షల క్యూసెక్కులను 26 గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. గత ఐదు రోజులుగా నాగార్జునసాగర్ 26 గేట్లను ఎత్తి ఉంచడం గమనార్హం. పులిచింతల ప్రాజెక్టులోకి 6.77 లక్షల క్యూసెక్కులు రాగా దిగువకు 7.52 లక్షల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీలో నీటి నిల్వ గరిష్ట స్థాయి కంటే 1.01 టీఎంసీలు అధికంగా అంటే 4.08 టీఎంసీలకు చేరుకుంది. దీంతో 70 గేట్లను పూర్తిగా ఎత్తివేసి వచ్చిన వరదను వచ్చినట్టుగా దిగువకు విడుదల చేస్తున్నారు. వరద ఉధృతి ఆదివారం నాటికి తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.

అమరావతి : మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నివాసానికి ఉండవల్లి గ్రామ వీఆర్వో వెళ్లారు. కృష్ణానది ప్రవాహం ఎక్కువగా ఉన్నందున.. తక్షణమే ఖాళీ చేయాలంటూ అధికారులు నోటీసు జారీ చేశారు. తాడేపల్లి తహసీల్దార్ జి. శ్రీనివాస్ పేరుతో చంద్రబాబు నివాసానికి నోటీసు జారీ అవగా దానిని అందజేసేందుకు వీఆర్వో ప్రసాద్ వెళ్లారు.

అయితే అక్కడ ఎవరూ లేకపోవడంతో ఇంటి గోడకు నోటీసులు అంటించి వచ్చారు. ఇప్పటికే 32 మందికి నోటీసులు ఇచ్చామని ఉండవల్లి వీఆర్వో వెల్లడించారు. ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తుగా నోటీసులు జారీ చేస్తున్నామని తాడేపల్లి తహసీల్దార్ వెల్లడించారు.

**పడవ బోల్తా.. తండ్రి కళ్ల ముందే గల్లంతైన బాలిక**

కృష్ణాజిల్లాను వరద వణికిస్తోంది. నది పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామాలన్నీ వరద గుప్పిట్లో ఉన్నాయి.. రాకపోకలు నిలిచిపోయాయి. అయితే ఈ వరద, అధికారుల నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. పడవ బోల్తాపడి కన్నతండ్రి కళ్ల ముందే 12 ఏళ్ల బాలిక గల్లంతయ్యింది. చెవిటికల్లులో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. కృష్ణానదికి వరద పోటెత్తడంతో గ్రామాలు నీట మునిగాయి. చెవిటికల్లును వరద నీరు చుట్టముట్టాయి.. ఊరి నుంచి బయటకు వెళ్లేందుకు అధికారులు ఎలాంటి బోటు ఏర్పాటు చేయకపోవడంతో స్థానికులు నాటు పడవల్ని ఆశ్రయిస్తున్నారు. ఓ పడవలోకి నీళ్ల రావడంతో పలుమార్లు డబ్బాలతో తోడి పోశారట. తర్వాత స్థానికులు కొందరు పడవలో ఎక్కగా.. చెవిటికల్లుకు చెందిన రమేష్ తన ఇద్దరు కూతుళ్లతో కలిసి అదే పడవలో బయల్దేరారు. పడవ కొద్ది దూరం వెళ్లగానే తిరగబడిపోయింది.. ఆ సమయంలో పడవలో 9మంది ఉన్నారు. వెంటనే రమేష్ తన పెద్ద కూతురు లక్ష్మి ప్రియను పక్కకు లాగి కాపాడాడు.. తర్వాత రెండో కూతురు గౌతమీ ప్రియను లాగే లోపు కొట్టుకుపోయింది. గౌతమి కళ్లముందే తండ్రి చేతుల్లోంచే కొట్టుకుపోవడంతో ఆ తండ్రి కన్నీరుమున్నీరయ్యాడు. వెంటనే రంగంలోకి దిగిన స్థానికులు బాలిక కోసం గాలింపు మొదలు పెట్టారు. సామర్థ్యానికి మించి పడవలో జనాల్ని ఎక్కించడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు పెద్ద పడవలు ఏర్పాటు చేయకపోవడం వల్లే ఇలా జరిగిందంటున్నారు. బాలికను అన్యాయంగా బలి తీసుకున్నారని ఆరోపిస్తున్నారు. అయితే వరద పెరుగుతోందని.. గ్రామ ప్రజలంతా ఖాళీ చేసి రావాలని తాము చెప్పినా వినలేదని అధికారులు చెబుతున్నారు.

**కృష్ణమ్మ ఉగ్రరూపం.. ప్రమాదంలో ప్రకాశం బ్యారేజీ**

కృష్ణా నదికి వస్తున్న భారీ వరద నీటితో ప్రకాశం బ్యారేజీ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. పదేళ్ల తర్వాత వస్తున్న భారీ వరదతో బ్యారేజీ రెయిలింగ్ ఊగుతోంది. కొన్నిచోట్ల పెచ్చులు కూడా ఊడిపడుతున్నాయి. దీంతో అధికారులు దాని పైనుంచి వాహన రాకపోకలు నిషేధించారు.

ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. గత పదేళ్లలో ఎన్నడూ లేనంత విధంగా భారీగా వరద రావడంతో శ్రీశైలం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు ప్రాజెక్టులన్నీ నిండకుండలను తలపిస్తున్నాయి. భారీ వరదల కారణంగా రాష్ట్రంలోనే పురాతనమైన ప్రకాశం బ్యారేజీ మనుగడ ప్రమాదకరంగా మారింది. ప్రస్తుతం వస్తున్న లక్షలాది క్యూసెక్కుల నీటితో బ్యారేజీ రెయిలింగ్ ఊడిపోతోంది. దీంతో దీనిపైకి వాహనాలు, సందర్శకులను అనుమతించడం లేదు.

2009లో వచ్చిన వరదల సమయంలో ప్రాజెక్టు తట్టుకుంటుందా అన్న అనుమానం అందరిలో కలిగింది. అప్పటి ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య బ్యారేజీ పరిస్థితిపై ఎంతో ఆందోళన చెందారు. అప్పట్లో ఒక్కరోజేలోనే 14లక్షల క్యూసెక్కుల నీరు కిందికి విడుదల చేశారు. ఆ తర్వాత బ్యారేజీకి కాస్త మరమ్మత్తులు చేశారు. పదేళ్లలో బ్యారేజీ నుంచి ఆ స్థాయిలో ఎప్పుడూ నీరు విడుదల చేయలేదు. కొద్దిరోజులుగా పైనుంచి వస్తున్న వరదతో ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. శుక్రవారం పులిచింతల ప్రాజెక్టు నుంచి ఏకంగా 8.5లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరడంతో బ్యారేజీ పైఉన్న రెయిలింగ్ ఊగిపోయింది. అది ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదం ఉందని అనుమానిస్తున్న అధికారులు అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు.

భద్రతా కారణాల దృష్ట్యా బ్యారేజీ పైకి సందర్శకులను, వాహనాల రాకపోకలను అనుమతించడం లేదు. బ్యారేజీ సమీపంలో సెల్ఫీలు తీసుకోవడాన్ని కూడా నిషేధించారు. బ్యారేజీ అన్ని గేట్లు ఎత్తివేసి నీటిని విడుదల చేస్తుండటంతో

విపత్తుల నిర్వహణ శాఖ అధికార యంత్రాంగాన్ని, సహాయక బృందాలను అప్రమత్తం చేసింది. ప్రజలెవరూ నదిలో ఈత కొట్టద్దని హెచ్చరించింది. ముంపు ప్రాంతాలకు మరింత వరద వచ్చే పరిస్థితి ఉండటంతో ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించింది. నాటు పడవలు, బోట్లు, స్టీమర్లతో నదిలో ప్రయాణించొద్దని హెచ్చరించింది.

**కృష్ణానదికి వరదలు రావనే ధైర్యం..రివర్ వ్యూ పేరుతో నదీ గర్భంలో కొత్త భవన నిర్మాణం: ఎమ్మెల్యే ఆర్కే**

గుంటూరు: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసాన్ని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి కృష్ణానదికి సంభవించిన వరద ప్రవాహం చంద్రబాబు ఇంటిని చుట్టుముట్టిన నేపథ్యంలో- ఆయన ఇంటి సంరక్షణ చర్యలను పర్యవేక్షించారు. వరదనీరు భవనంలోనికి రాకుండా ఉండటానికి వందలాది ఇసుక బస్తాలు, స్టోన్ క్రష్ మూటెలను అడ్డుగా పెట్టారు అక్కడి సిబ్బంది. ఆయా పనులన్నింటినీ ఆళ్ల.. తిలకించారు. సాధ్యమైనంత వరకు వరద నీరు భవనం లోనికి రాకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన అక్కడి సిబ్బందిని సూచించారు. ఈ సందఠరేగా ఆళ్ల రామకృష్ణారెడ్డి కొద్దిసేపు విలేకరులతో మాట్లాడారు.

నదీ గర్భంలో ఇంటిని కట్టుకుంటే..ఎలా? కృష్ణానదీ పరీవాహక ప్రాంతాన్ని అధిగమించి.. నదీ గఠరేలో ఇంటిని నిర్మించుకున్నారని విమర్శించారు. ఇంతకుముందు- లింగమనేని అతిథిగృహానికి అదనంగా రివర్ వ్యూ పేరుతో మరో భవనాన్ని నిర్మించారనే విషయం తాజాగా వెలుగు చూసిందని ఆళ్ల తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు.. లింగమనేని అతిథిగృహంలో చేరిన తరువాత ఆ భవనాన్ని నిర్మించారనే విషయం ఇప్పుడే తెలిసిందని అన్నారు. రివర్ వ్యూ పేరుతో భవనం కట్టిన విషయం తమకు తెలియదని చెప్పారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కరకట్ట రోడ్డుకు కూడా రానివ్వలేదని అన్నారు. ఏం జరుగుతున్నదో తెలిసే అవకాశమే లేకుండా పోయిందని అన్నారు. తీరా ఇప్పుడు చూస్తే.. కరకట్ట నివాసానికి వెనుక వైపు అదనంగా మరో భవనాన్ని నిర్మించుకున్నారని అన్నారు. ఆ భవనం నీట్లో మునిగిందని చెప్పారు

నీట మునిగిన రివర్ వ్యూ.. ఇదిలావుండగా.. కరకట్ట నివాసం వెనుక అదనంగా నిర్మించిన భవనం ఆవరణలోకి వరదనీరు ప్రవేశించింది. తన వ్యాయామంలో భాగంగా చంద్రబాబు చేసే వాకింగ్ ట్రాక్ రివర్ వ్యూ ఆవరణలోనే ఉంది. ప్రస్తుతం ఆ వాకింగ్ ట్రాక్ మొత్తం నీట్లో మునిగిపోయింది. వరద నీరు మరింత చొచ్చుకుని రాకుండా ఉండటానికి అక్కడి సిబ్బంది పెద్ద ఎత్తున రక్షణ చర్యలు చేపట్టారు. ఇసుక బస్తాలు, స్టోన్ క్రష్ మూటెలను అడ్డుగా ఉంచారు. అయినప్పటికీ- వరద ప్రవాహానికి అడ్డుకట్ట పడలేదు. నీరు చొచ్చుకుని వచ్చి.. రివర్ వ్యూ భవనం ఆవరణలోకి ప్రవేశించింది. ఈ పరిస్థితిని ముందుగానే గ్రహించిన చంద్రబాబు నాయుడు.. విశ్రాంతి పేరుతో హైదరాబాద్ కు వెళ్లిపోయారని ఆయన రాజకీయ ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్నారు.

**కొటికలపూడి లంకలో పశువుల కాపరి గల్లంతు**

విజయవాడ: ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి లంకలో ఒక వ్యక్తి గల్లంతయ్యాడు. నిన్న కోటేశ్వరావు అనే పసుల కాపరి పశువులను మేపేందుకు వెళ్లి తిరిగి రాలేదు. కోటేశ్వరరావు కోసం పడవల సహాయంతో గ్రామస్తులు గాలిస్తున్నారు. పదేళ్ల తర్వాత ఇంత పెద్ద స్థాయిలో వరద రావటం ఇదే మొదటి సారని గ్రామస్తులు చెబుతున్నారు.

కృష్ణా : కృష్ణానది వరదల నేపథ్యంలో జగ్గయ్యపేట మండలంలో ముంపుకు గురైన రావిరాల, వేదాద్రి, ముక్త్యాల గ్రామాలలో ప్రభుత్వ విప్ సామనేని ఉదయభాను శనివారం పర్యటించారు. రావిరాల గ్రామంలో వరద బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ముంపుకు గురైన వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటలను పరిశీలించారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేశీంద్రాలను, మెడికల్ క్యాంప్‌లను సందర్శించి అధికారులతో మాట్లాడారు.

ఉదయభాను తన సొంత ఖర్చుతో వరద బాధితులకు అల్పాహారం, భోజనాలు ఏర్పాటు చేశారు. ఆయన కుమారులు వెంకట కృష్ణ ప్రసాద్, ప్రశాంత్ బాబులు సైతం ముంపు గ్రామాలను సందర్శించి ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ వరదల వల్ల ఇళ్ళు కోల్పోయిన వారిని ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని తెలిపారు. వ్యవసాయశాఖ అధికారులతో విచారణ చేయించి పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా సాయం అందిస్తామని ఉదయ భాను అన్నారు.

ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్షించడం జరిగిందని, అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ నష్ట నివారణ చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. అలాగే వైయస్సార్ సీపీ పార్టీ శ్రేణులు వరద ముంపుకు గురైన గ్రామాలలోని ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని ఉదయభాను పిలుపునిచ్చారు. రావిరాలలో వరద ముంపు బాధితులకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు పులిహోర పొట్లాలు పంపిణీ చేశాయి.

**ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు**

అమరావతి : ఎగువ నుంచి వస్తున్న వరద ఎంతకీ తగ్గుముఖం పట్టకపోవడంతో ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణానది ఉధ ృతంగా ప్రవహిస్తోంది. నది ముంపు ప్రాంతాలైన భుపేష్ గుప్తా నగర్, కృష్ణలంక, బాలాజీ నగర్ ప్రాంతాల్లో ఇళ్లలోకి భారీ ఎత్తున వరద నీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో ముంపు ప్రాంతాల్లో మంత్రులు కొడాలి నాని, అనిల్ కుమార్ యాదవ్, వెల్లంపల్లి శ్రీనివాస్, పేర్ని నాని పర్యటించారు. వరదల్లో చిక్కుకున్న బాధితులను వెంటనే పునరావాస ప్రాంతాలకు తరలించాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మరోవైపు పామర్రు నియోజకవర్గంలో 9లంక గ్రామాలు పూర్తిగా జలమయ్యం అయ్యాయి. దీంతో ఆయా గ్రామాల్లో గల 4000 మంది జనాభాను పునారావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. వరద పెరిగే అవకాశం ఉండడంతో చర్యలను మరింత వేగవంతం చేయాలని మంత్రి అనిల్ ఆదేశించారు. వరదలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు 10 బోట్లకు పైగా సిద్ధం చేసినట్లు అక్కడి అధికారులు తెలిపారు.

జిల్లాలోని గని ఆత్కురలులో ఎమ్మెల్యే డా.జగన్‌మోహన్‌రావు పర్యటించారు. వరద బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునారావాస కేంద్రాలను ఆయన పరిశీలించారు. వరద ప్రాంతాల్లో శానిటేషన్ పనులను చేపట్టాలని, ముంపులో చిక్కుకున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరిలించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

**వరద నీటిలో చంద్రబాబు హెలీప్యాడ్**

చంద్రబాబు నివాసంలోకి చేరిన వరద నీరు

నీట మునిగిన వాక్‌వే, రివర్ ఫ్రంట్ వ్యూ

అమరావతి: ఎగువ నుంచి ప్రకాశం బ్యారేజీలోకి వస్తున్న వరద ఉధృతి గంట గంటకూ పెరుగుతోంది. కృష్ణానదీ తీరానా ప్రతిపక్ష నేత చంద్రబాబు అక్రమ కట్టడ నివాసం వద్ద పెద్ద ఎత్తున వరద పోటెత్తుతుంది. దీంతో నివాసంలోని గార్డెన్, బయట ఉన్న హెలీప్యాడ్ ప్రాంతం పూర్తిగా వరద నీటితో నిండిపోయింది. ఇంటి చుట్టుపక్కల ఉన్న గులాబితోట, అరటి తోటలు కూడా పూర్తిగా నీటిలో మునిగాయి. ఇంటిలోకి వరద నీరు రాకుండా సిబ్బంది సహాయంతో 10 ట్రక్కుల చిప్స్, ఇసుక బస్తాలను వేస్తున్నారు. అయినా వరద ఉధృతిని అవి కూడా ఆపలేకపోతున్నాయి. రివర్ ఫ్రంట్ వ్యూ భవనం, వాక్‌వే ఇప్పటికే నీట మునిగాయి. ఆయన నివాసాన్ని వరద నీరు పూర్తి స్థాయిలో చుట్టుముట్టుతోంది. శనివారం సాయంత్రానికి వరద మరింత పెరిగే అవకాశం ఉండటంతో నివాసంలోని సిబ్బందిని సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని అధికారుల హెచ్చరించారు.

చంద్రబాబు నివాసంలోని పంటపొల్లలోకి కూడా వరద నీరు భారీగా చేరుతోంది. దీన్ని కప్పిపుచ్చుకునేందుకు హై సెక్యూరిటీ జోన్‌లోని తన ఇంటిపై డ్రోన్‌లతో నిఘా వేశారంటూ చంద్రబాబు ట్వీట్‌లపై ట్వీట్‌లు చేశారు. రాజకీయ లబ్ధి కోసం టీడీపీ నేతలు రాద్ధాంతం చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు నది గర్భంలో, కరకట్టపై నిర్మించిన అక్రమ భవనాల్లోకి ప్రవహం కొనసాగుతోంది. ఇదిలావుండగా.. ఎగువ నుంచి వస్తున్న వరదను ఎప్పటికప్పుడు అంచనా వేసి ప్రజలు ముంపు బారిన పడకుండా రక్షించేందుకు కృష్ణానదిపై జలవనరుల శాఖ డ్రోన్‌లను మోహరించింది. వరదను ఎప్పటికప్పుడు విశ్లేషించడానికి డ్రోన్‌లను వినియోగిస్తున్నారు.

## సందడిగా గవర్నర్ 'ఎట్‌హోం'

**సీఎంతో సహా పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారుల హాజరు**

**రాజధాని వార్తలు, అమరావతి :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గవర్నర్ హరిచందన్ విశ్వ భూషణ్, ఆయన సతీమణి సుప్రవ హరిచందన్ గురువారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన 'ఎట్‌హూం' కార్యక్రమం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. గవర్నర్ హరిచందన్



లాన్స్‌లో కలియ దిరుగుతూ అందరినీ పరిచయం చేసుకున్నారు. ఆ తరువాత గవర్నర్ దంపతులు, సీఎం వైఎస్ జగన్, ఏసీజే జస్టిస్ చాగరి ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, డీజీపీ గౌతమ్ సవాంగ్ ఒకే టేబుల్‌పై ఆశీనులై అల్పాహార విందును తీసుకున్నారు. శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారామ్, మండలి ఛైర్మన్ ఎంఏ షరీఫ్, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు, బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ, పొగాకు బోర్డు ఛైర్మెన్ రఘునాథబాబుతో పాటుగా పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, ప్రాఖాత్య విలేకరులు, రాజధాని వార్తలు ఎడిటర్ హుస్సేన్ ఖాన్, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ



**రాజధాని వార్తలు, గుంటూరు :** గుంటూరు జిల్లా తాడేపల్లిలో రాష్ట్ర మహిళాకమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ నివాసంలో గుంటూరు వైసిపి లీగల్ సెల్ సభ్యురాలు న్యాయవాది ఉప్పుదుర్గా భవాని మర్యాద పూర్వకంగా కలిశారు . రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా కమిషన్ ఛైర్మన్‌గా వాసిరెడ్డి పద్మనియామకం అయినందుకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందజే స్తోందని మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ వెల్లడించారు. త్వరలో మహిళల చేయూత కోసం, మహిళా మేలుకో, కార్యక్రమాన్ని గుంటూరులో నిర్వహిస్తామని న్యాయవాది దుర్గాభవాని తెలిపారు. దానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళాకమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి గారిని అహ్వానిస్తామని చెప్పారు.

## జనవరిలో ఎలెక్రామా 2020

**రాజధాని వార్తలు, నోయిడా :** విద్యుత్ ఆధారిత వాహనాలు, ఇంటర్నెట్ ఓవర్ థింగ్స్ (ఐఒటి), స్టోరేజ్ సొల్యూషన్స్, పునరుత్పాదక విద్యుత్ గురించిన అంశాలను పంచుకోవడానికి ఎలెక్రమా 2020ని ఏర్పాటు చేస్తున్నట్లు ఈ ఎగ్జిబిషన్ ఛైర్మన్ అనిల్ సాబూ పేర్కొన్నారు. దీన్ని 2020 జనవరి 18-20 తేదీల్లో గ్రేటర్ నోయిడా ఇండియా ఎక్స్‌పోర్ట్ మార్ట్‌లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ ఎగ్జిబిషన్లు, స్పెషల్ పెవిలియన్లు, కాన్ఫరెన్స్, కాన్సెప్ట్ తదితర వాటిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థ తమకు కావాల్సిన సమగ్రమైన భాగస్వాములను ఎంచుకునే వేదికగా నిలువనుందన్నారు.

## ఏపీ ఎన్ఆర్టీ ఛైర్మన్‌గా వెంకట్ ఎస్ మేడపాటి



**రాజధాని వార్తలు, అమరావతి :** విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం విదేశాల్లో స్థిరపడిన తెలుగువారి సంక్షేమం, విదేశీ పెట్టుబడుల వ్యవహారాలను పర్యవేక్షించడానికి ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు (ఏపీఎన్ఆర్టీ) సొసైటీ ఛైర్మన్ సలహాదారుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట్ ఎస్ మేడపాటి నియమితులయ్యారు.

## వాలంటీర్లు బాధ్యతగా వ్యవహరించాలి : ఆదాల

**రాజధాని వార్తలు, నెల్లూరు :** గ్రామ వాలంటీర్లతో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమావేశం అయ్యారు. జగన్ చిన్నవాడైనా మంచి భావాలు, ఆలోచనలు కలిగిన నేత అని కొనియాడారు. వాలంటీర్లు బాధ్యతగా వ్యవహరించి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని కోరారు.

# తొలి ఏడాదిలోనే 20% మద్యం షాపులు తగ్గింపు



**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రంలో దశల వారీ మద్యపాన నిషేధానికి ప్రభుత్వం తొలి అడుగు వేసింది. ఈ ఏడాది (2019-20)కి మద్యం పాలసీని ప్రకటించింది. ఈ మేరకు విధివిధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.సాంబశివరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాల్లో భాగంగా.. దశలవారీ మద్యపాన నిషేధానికి అనుగుణంగా.. అక్టోబర్ 1 నుంచి ప్రభుత్వ మద్యం దుకాణాలు నడవనున్నాయి. ఇప్పటివరకు రాష్ట్రంలో 4,380 మద్యం షాపులుండగా తొలి ఏడాదే వీటిలో 880 తగ్గించి 3,500కి కుదించింది. వీటిని ప్రభుత్వమే నిర్వహించనుంది. షాపులను ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్‌బీసీఎల్) ఏర్పాటు చేయనుంది. వీటికి ఏపీఎస్‌బీసీఎల్ రిటైల్ ఔట్‌లెట్‌గా నామకరణం చేస్తారు. వీటిపై షాపు నెంబర్ కూడా ఉంటుంది. జిల్లాలవారీగా షాపుల సంఖ్యపై ఎక్సైజ్ కమిషనర్ గెజిట్ నోటిఫికేషన్ ఇస్తారు.

**షాపుల ఏర్పాటుపై విధివిధానాలివే..**

→ మద్యం షాపులను ఎక్సైజ్ చట్టం-1968 రూల్స్ ప్రకారం ఏర్పాటు చేయాలి. ఒక్కో షాపు 150 చదరపు అడుగుల నుంచి 300 చదరపు అడుగుల లోపు ఉండాలి. పక్కా నిర్మాణంతో రోడ్డుకు అభిముఖంగా, ఒకే డోర్‌తో నిర్మించాలి. మొదటి అంతస్తులోనే షాపు ఉండాలి. ఎమ్మార్పీ ధరలను సూచించే బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి.

→ మద్యం షాపులో సీలింగ్ ఫ్యాన్లు, టేబుళ్లు, కుర్చీలు, ఐరన్ ర్యాక్‌లు, ఎలక్ట్రికల్ సబ్ మీటర్, దొంగ నోట్లను గుర్తించే డిటెక్టర్, సీసీ కెమెరాలు, అవసరమైన సాఫ్ట్‌వేర్ ఉండాలి.

→ ఏడాదికి మాత్రమే షాపు అద్దె అగ్రిమెంట్ చేసుకోవాలి. ఆ తర్వాత టైమ్ టు టైమ్ పొడిగించుకోవాలి.

→ ప్రతి మద్యం షాపులో అర్బన్ ప్రాంతాల్లో ఐదుగురు, గ్రామీణ ప్రాంతాల్లో నలుగురు ఉంటారు. అర్బన్ ప్రాంతాల్లో ప్రతి మద్యం షాపులో ఒక సూపర్‌వైజర్, ముగ్గురు సేల్స్‌మెన్, ఒక వాచ్‌మెన్, గ్రామీణ ప్రాంతాల్లోని షాపులో సూపర్‌వైజర్, ఇద్దరు సేల్స్‌మెన్, ఒక వాచ్‌మెన్ ఉంటారు.

→ షాపు సూపర్‌వైజర్‌కు వయోపరిమితి 21 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వరకు ఉండి, మద్యం షాపు ఎక్కడ ఏర్పాటవుతుందో ఆ మండలానికి చెందినవారై ఉండాలి. విద్యార్హత డిగ్రీ. బీకాం ఉత్తీర్ణులకు ప్రాధాన్యత ఉంటుంది. షాపు సేల్స్‌మెన్‌కు ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణతతోపాటు స్థానికులై ఉండాలి. సూపర్‌వైజర్‌కు నెలకు రూ.17,500 జీతంతోపాటు పీఎఫ్, ఈఎస్ఐ, సేల్స్‌మెన్‌కు నెలకు రూ.15 వేల జీతంతోపాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తారు.

**కాంట్రాక్టు విధానంలో సిబ్బంది ఎంపిక**

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మొత్తం 15 వేల మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత అర్హులైనవారు ఆన్‌లైన్‌లో ఏపీఎస్‌బీసీఎల్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైనవారికి కాంట్రాక్టు విధానంలో ఏడాది పాటు మద్యం షాపులో పనిచేసే అవకాశం ఉంటుంది. సిబ్బందికి వీక్లీ ఆఫ్‌ను ఆయా డిపో మేనేజర్ అనుమతితో ఇస్తారు. సూపర్‌వైజర్ లేదా సేల్స్‌మెన్ సేవలు సంతృప్తిగా ఉంటే వారిని రెండో ఏడాది కొనసాగించవచ్చు. రెండో ఏడాదిలో ఓ నెల రెమ్యునరేషన్‌ను బోనస్‌గా ఇస్తారు. మద్యం షాపులో రోజువారీ లావాదేవీలు, స్టాకు రిజిస్టర్ల నిర్వహణ, డిపో మేనేజర్ సూచించే పనులను సూపర్‌వైజర్ నిర్వహించాలి. వినియోగదారుల బిల్లింగ్, మద్యం బాటిళ్ల లోడింగ్, సూపర్‌వైజర్ సూచించే బాధ్యతలను సేల్స్‌మెన్ నిర్వహించాల్సి ఉంటుంది. మద్యం షాపును ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నడపాలి. మద్యం షాపులో ఏదైనా నష్టం సంభవిస్తే సిబ్బందిదే పూర్తి బాధ్యత. జిల్లాల సంయుక్త కలెక్టర్ల ఆధ్వర్యంలోని జిల్లా స్థాయి కమిటీలు మద్యం షాపుల ఏర్పాటు, రవాణా, సిబ్బంది ఎంపికలను పర్యవేక్షిస్తాయి.

# పార్టీ ప్రకటన?



**శాసనసభ ఎన్నికల్లో పోటీకి ఏర్పాట్లు**

**రాజధాని వార్తలు, చెన్నై :** సూపర్‌స్టార్ రజనీకాంత్ వచ్చే ఏడాది సంక్రాంతిలోపు కొత్త పార్టీ ప్రారంభించనున్నారా? అంటే ప్రస్తుత రాజకీయ పరిస్థితులు 'ఔను' అనే సమాధానాన్నే ఇస్తున్నాయి. శాసనసభ ఎన్నికలే తమ లక్ష్యమని ఆయన ప్రకటించిన నేపథ్యంలో అందుకు ముమ్మరంగా కసరత్తులు చేస్తున్నారు. అందులో భాగంగానే సంక్రాంతిలోపు పార్టీ ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నా యని సమాచారం. తాజాగా కరాటే త్యాగరాజన్ చేసిన వ్యాఖ్యలు వాటికి అద్దం పడుతున్నాయి. శాసనసభ ఎన్నికలు మాత్రమే తమ లక్ష్యమంటూ ఏప్రిల్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల సందర్భంగా రజనీకాంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో వచ్చే శాసనసభ ఎన్నికల్లో కచ్చితంగా ఆయన పోటీ చేస్తారని తెలుస్తోంది. అయితే రాజకీయ ప్రవేశం గురించి ప్రకటించి రెండేళ్లవుతున్నా పార్టీని మాత్రం ఆయన ప్రారంభించకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజాగా రజనీకాంత్ వైఖరి ఆయన రాజకీయ భవిష్యత్తు కార్యాచరణపై పలు ఊహాగానాలను తెరపైకి తీసుకొచ్చింది. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గురించి పాత్రికేయులు అడిగే ప్రశ్నలకు సున్నితంగా సమాధానం ఇవ్వడమో, స్పందించకుండా వెళ్లిపోవడమే జరిగేది. ప్రస్తుతం ఆ వైఖరి పూర్తిగా మారింది. తన స్పందనను కుండబద్దలు కొట్టినట్టు చెబుతున్నారు. కశ్మీర్ వ్యవహారంలో భాజపా నిర్ణయంపై రజనీ చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనం. దీంతో ఆయన త్వరలో పార్టీని ప్రారంభించనున్నారనే వార్తలు వినిపించాయి. 2017 డిసెంబరు 31న తన రాజకీయ ప్రవేశాన్ని ప్రకటించి 2018వ ఏడాదికి అభిమానులకు కానుక అందించినట్టే... ఈ ఏడాది ఆఖరులో కొత్త పార్టీ పేరు, జెండా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. సంక్రాంతి కానుకగా కూడా పార్టీ పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలూ ఉన్నాయి. దీనిని రజనీకాంత్‌కు సన్నిహిత మిత్రుడు, కాంగ్రెస్ ప్రముఖుడు కరాటే త్యాగరాజన్ వ్యాఖ్యలు నిర్ధారిస్తున్నాయి. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో రజనీకాంత్ పార్టీ ప్రారంభిస్తారని, అప్పుడు కచ్చితంగా తిరుగులేని శక్తిగా ఆవిర్భవిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కరుణానిధి, జయలలిత లేని శూన్యతను ఆయన మాత్రమే భర్తీ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కొద్దిరోజులు సంయమనం**

ఈ వార్తలు తమిళనాట రాజకీయ పక్షాల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. రజనీని కేంద్రంగా చేసుకుని రాష్ట్ర రాజకీయాలు తిరుగుతాయనే విశ్లేషణలు సైతం తెరపైకి వస్తున్నాయి. కేంద్రంలోని భాజపా నాయకులతో రజనీకాంత్‌కు ఉన్న సాన్నిహిత్యం ఇటీవల మరింత బహిర్గతం కావడంతో పార్టీ ప్రారంభించిన తర్వాత ఆ పార్టీతో రజనీకాంత్ పొత్తు పెట్టుకుంటారనే ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. మోదీ, అమిత్‌షాలను కృష్ణార్జునులతో పోల్చడం, కశ్మీర్ పునర్విభజనపై భాజపా సర్కార్‌ను అభినందించడం వంటి ఘటనలతో రాష్ట్రంలోని భాజపాయేతర పక్షాలు రజనీకాంత్‌పై ధ్వజమెత్తాయి. ఇంతలో రజనీకాంత్‌కు మద్దతుగా భాజపా రాష్ట్ర నేతలు గళం విప్పడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. వీటి ద్వారా తర్వాతి ఎన్నికల్లో భాజపాతో రజనీకాంత్ పొత్తు పెట్టుకుంటారనే ఊహాగానాలు బయలుదేరాయి. వీటిని రజనీకాంత్ సన్నిహితవర్గాలు కొట్టిపారేస్తున్నాయి. పార్టీ ప్రారంభించిన కొద్దిరోజులు ప్రజల నాడి చూడాలని, అప్పటివరకు ఇతర ప్రధాన పార్టీలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారని సమాచారం. అందువల్ల ప్రజలు, అభిమానుల మనోభావాలు తెలుసుకున్న తర్వాత కూటమి గురించి ఆలోచిస్తారని, అప్పటివరకు ముఖ్య పార్టీల రాజకీయ నేతలకు ఆయన దూరంగానే ఉంటారని సన్నిహితులు చెబుతున్నారు.

# మైన్స్‌లో అవినీతి



**రాజధాని వార్తలు, ప్రకాశం :** మైన్స్ అధికారులు కళ్లు మూసుకున్నారు. ఏపీఎండీసీ అధికారులు అక్రమార్కులకు సహకారం అందిస్తున్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లపాటు చేయూతనిచ్చింది. పరిస్థితులు ఇంత చక్కగా కలిసి వస్తే గ్రానైట్ యజమానులు ఊరుకుంటారా..? అందుకే తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత. కలిసొచ్చిన కాలాన్ని ఒక్క రోజు కూడా వృథా చేయకుండా అడ్డగోలుగా తవ్వుకున్నారు. హద్దులు దాటిన అక్రమ తవ్వకాలు ఇప్పుడు విజిలెన్స్ అధికారుల దాడులలో బహిర్గతమవుతున్నాయి. గడచిన నెల రోజులుగా రామతీర్థం, చీమకుర్తి పరిధిలో ఉన్న గ్రానైట్ క్వారీలలో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులకు కళ్లు బైర్లు కమ్మే నిజాలు బయట పడుతున్నాయి. క్వారీ యజమానుల నుంచి ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా ఎక్కడా రాజీ పడకుండా పార్టీలకతీతంగా గత నెల 16వ తేదీ నుంచి విజిలెన్స్ ఏఎస్పీ ఆధ్వర్యంలో ఇతర జిల్లాల నుంచి వచ్చిన అధికారులతో సమన్వయం చేసుకుంటూ దాడులు నిర్వహిస్తున్నారు. మైన్స్ అధికారులు క్వారీల యజమానులకు ఇచ్చిన అనుమతులకు మించి తవ్వుకోవడం వలన రాళ్ల నిల్వల్లో భారీ తేడాలు బయట పడుతున్నాయి.

తవ్వి తీసిన రాళ్లకు, ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించిన రాళ్లకు మధ్య భారీగా వ్యత్యాసం ఉన్నట్టు తెలుస్తోంది. ఉదాహరణకు ఒక క్వారీ యజమాని నెలకు 3 వేల క్యూబిక్ మీటర్లు రాయిని తీశారు. దానిలో ప్రభుత్వానికి కేవలం వెయ్యి క్యూబిక్ మీటర్లుకు మాత్రమే రాయల్టీ చెల్లించారు. మిగిలిన 2 వేల క్యూబిక్ మీటర్లు రాయిని అడ్డదారిలో రాయల్టీ లేకుండా చెలామణి చేసుకున్నారు. కానీ, విజిలెన్స్ అధికారుల దాడులలో అలా రాయల్టీ చెల్లించని ఆ రెండు వేల క్యూబిక్ మీటర్లు రాయికి ప్రభుత్వం నిర్ణయించిన రాయల్టీ ధరతో పాటు ఆ రాయికి మార్కెట్ విలువ ఎంతయితే ఉందో ఆ మొత్తాన్ని కూడా ఫైన్‌గా వేసే పరిస్థితి ఉంది. అలా అడ్డదారిలో మొత్తం క్వారీలలో తవ్వి తీసుకున్న రాయి మొత్తాన్ని లెక్కలు కడితే దాదాపు రూ.2 వేల కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

**పొంతన లేని గణాంకాలు..**

రామతీర్థం క్వారీలలో జరుగుతున్న విజిలెన్స్ అధికారుల తనిఖీలలో పొంతనలేని గణాంకాలు బయటపడుతున్నాయి. క్వారీలో తవ్వి తీసిన రాళ్ల పరిమాణానికి, రికార్డులలో నమోదు చేసి ఉన్న రాళ్లకు పొంతన కుదరటం లేదనే వాస్తవాలు బయటపడుతున్నాయి. క్వారీలో రాయిని తీసిన గుంతలో 10-15 శాతం మాత్రమే రికవరీ వస్తుందని, మిగిలిందంతా వేస్ట్, డస్ట్‌గాను డంపింగ్‌లలో పోస్తామని యజమానులు చెబుతున్నారు. కానీ వేస్ట్, డస్ట్ రూపంలో పోగా రికవరీ వచ్చేటువంటి 15 శాతం రాళ్ల లెక్కలు కూడా సక్రమంగా లేవనేది తనిఖీ చేసే అధికారుల వాదన. రికవరీ వచ్చేటువంటి రాళ్లలో దాదాపు సగానికి పైగా రాళ్లకు ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించకుండా అడ్డదారులలో స్థానిక ఫ్యాక్టరీలకు, అలవెన్స్‌ల పేరుతో రాయల్టీకి పంగనామాలు పెడుతున్నట్లు అధికారుల తనిఖీలలో బట్టబయలైంది. స్టాకులో తేడాలు ఎక్కువగా ఉండటంతో ఇటీవల రెండు మూడు క్వారీలలో పెద్ద పెద్ద గ్రానైట్ బ్లాకులను డంపింగ్‌లలో పెట్టి పైన మట్టిపోసి కప్పెట్టినట్లుగా కూడా ప్రచారం జరుగుతోంది.

ఇదిలా ఉంటే కొన్ని క్వారీలలో మైనింగ్ ప్లాన్ ప్రకారం తవ్వకుండా ఎక్కడ రాయి వస్తే అక్కడ తవ్వుకున్నట్లు, కొన్ని చోట్ల సరిహద్దులను కూడా దాటి ఇతర క్వారీలు లేనిచోట వారికి నచ్చినట్లు తవ్వుకున్నట్లు తనిఖీలలో బయటకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉంటే క్వారీలలో పనిచేసే సిబ్బందికి భద్రత, వైద్యం, సంక్షేమ వంటి అంశాలను పూర్తిగా గాలికొదిలేసినట్లు దాడులలో తేటతెల్లమైంది. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన వివరాలను లేబర్ డిపార్టుమెంట్ అధికారులు సేకరించాల్సి ఉంటుంది. దాదాపు నెల రోజులుగా జరుగుతున్న విజిలెన్స్ అధికారుల దాడులు ఈనెలాఖరకు పూర్తయ్యే అవకాశం ఉంది. తనిఖీలన్నీ పూర్తయ్యాక నివేదకను ప్రభుత్వానికి అందజేస్తామని అధికారులు తెలిపారు.

## అత్యంత విషమంగా జైట్లీ ఆరోగ్యం



**రాజధాని వార్తలు, దిల్లీ :** కేంద్ర మాజీ మంత్రి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత అరుణ్ జైట్లీ ఆరోగ్యం మరింత క్షీణించింది. ప్రస్తుతం ఆయనను లైఫ్ సపోర్ట్‌పై ఉంచినట్లు దిల్లీ ఎయిమ్స్ వైద్యులు శనివారం తెలిపారు. ఆయనకు ఈసీఎంఓ(ఎక్స్‌ట్రా కార్పోరియల్ మెంబ్రాన్ ఆక్సిజనేషన్)ను అమర్చినట్లు తెలిపారు. శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండటంతో వీటిని అమర్చారు. కిడ్నీలు, గుండె పనితీరు మందగించినప్పుడు ఈసీఎంఓను ఉపయోగిస్తారు. కేంద్ర మంత్రి హర్షవర్ధన్, కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వి ఎయిమ్స్‌కు చేరుకుని జైట్లీ ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. జైట్లీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆసుపత్రిని సందర్శించిన విషయం తెలిసిందే. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్, సహాయమంత్రి అశ్విని చౌబేలు రాష్ట్రపతి వెంట ఉన్నారు. ఈనెల 9న అస్వస్థతకు గురికావడంతో జైట్లీని ఎయిమ్స్‌కు తరలించారు. నలుగురు వైద్యుల బృందం ఆయనకు చికిత్స అందిస్తోంది. ఎప్పటికప్పుడు ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులు తెలియజేస్తున్నారు.

## 'సీఎం జగన్ పాలన దేశంలోనే రికార్డు'



**రాజధాని వార్తలు, విశాఖ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 80 రోజుల పాలనలోనే నాలుగు లక్షల ఉద్యోగాలు ఇవ్వడం దేశంలోనే ఒక రికార్డని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి కొనియాడారు. నవరత్నాల అమలుతోపాటు కీలక బిల్లులు తీసుకురావడంతో విమర్శకుల నుంచి సైతం ముఖ్యమంత్రి ప్రశంసలు అందుకున్నారని స్పష్టం చేశారు. కృష్ణా బ్యారేజ్ వచ్చిన వరద నీటిపై కూడా చంద్రబాబు, టిడిపి నేతలు రాజకీయం చేయడం దిగజారుడు తనమని ఎద్దేవా చేశారు.

## దిల్లీ ఎయిమ్స్‌లో అగ్నిప్రమాదం



**రాజధాని వార్తలు, దిల్లీ :** దిల్లీ ఎయిమ్స్‌లో శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. ఆస్పత్రిలోని మొదటి అంతస్తులో మంటలు చెలరేగడంతో రోగులు, బంధువులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది ఫైరింజన్లతో మంటలు అదుపుచేస్తున్నారు. ఆస్పత్రి వద్ద పొగలు వ్యాపించడంతో అంతా భయంతో పరుగులు తీశారు. ఎమర్జెన్సీ వార్డు సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. 22 ఫైరింజన్లు ఘటనా స్థలానికి చేరుకోగా.. అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్టు అధికారులు తెలిపారు. తొలి అంతస్తులో ప్రమాదం జరగ్గా.. రెండో అంతస్తు దాకా పొగలు వ్యాపించాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు సమాచారం. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## సింగపూర్ సదస్సుకు సీఎస్

**రాజధాని వార్తలు,అమరావతి :** ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఎస్‌సీసీఐ సంయుక్తంగా సిగపూర్‌లో నిర్వహించనున్న 'ఇండియా 101' అంతర్జాతీయ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) ఎల్వీ సుబ్రహ్మణ్యం ప్రత్యేక అతిథిగా హాజరుకానున్నారు. ఆగస్టు 29న జరిగే ఈ సదస్సుకు ఆయన హాజరు కావడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.






73వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వి.ఐ.టి.-ఏ.పి విశ్వవిద్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఉన్నత విద్య) జే.యస్.వి. ప్రసాద్, ఐ.ఏ.యస్. హాజరై పతాకావిష్కరణ చేసారు.


# రాజధాని క్లాసిఫైడ్స్

ప్రకటనలకు సంప్రదించండి
9440662699

## షాప్స్

తుళ్ళూరు
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

తుళ్ళూరు
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

తుళ్ళూరు
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

తుళ్ళూరు
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

కొత్తపల్లి రామయ్య చారిటబుల్ ట్రస్ట్
నూతక్కి గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా,
సెల్ : 9182155644

అరుణోదయ
హెచ్.పి.గ్యాస్ ఏజన్సీ
హుస్సేన్ కట్ట వద్ద,
పాత మంగళగిరి,
9848111905

గుంటూరు
న్యూసిటి లింబ్ సెంటర్
ఫోన్ : 9951066705

రాజధాని వార్తలు ప్రకటనల కొరకు సంప్రదించండి
అమరావతి : 94406 62699
మంగళగిరి : 98480 89624
విజయవాడ : 92461 69069
గుంటూరు : 90302 98283

తుళ్ళూరు
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

రాయపూడి
చంద్రిక ట్రేడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

రాయపూడి
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

రాయపూడి
శివ గంగా వాటర్
ఫోన్ : 9618965739

రాయపూడి
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

వెలగపూడి
సాయి గణేష్ ట్రేడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

రాయపూడి
గోపి గోపిక రెడీమెడ్ గార్మెంట్స్
ఫోన్ : 97031 20890

మంగళగిరి
శ్రీ పూజిత హెయిర్ అండ్ బ్యూటీ
ఫోన్ : 799301511

మంగళగిరి
శ్రీదుర్గా డిజైనర్స్ (లేడీస్ టైలర్స్)
ఫోన్ : 9959308664

విజయవాడ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘంలిమిటెడ్
ఫోన్ : 0866-2452129

విజయవాడ
స్టార్స్ ఆటోమొబైల్స్
ఫోన్ : 9848518117

రాయపూడి
చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్
ఫోన్ : 08645-244266

సాగర్ బోర్ వెల్స్
సరసమైన ధరలకు మీరు మేచ్చే విధంగా మీ నీటి అవసరాలను తీర్చేందుకు 4 3/4, 6 1/2, రొటరీ, రిగ్గ్ బోర్లు వేయబడును
ప్రో॥ మల్లవరపు రమేష్ బాబు
మంగళగిరి
7981075683, 9652246869

## హోటల్స్

రాయపూడి
కాకతీయ పుడ్ కోర్ట్
ఫోన్ : 9848021898

మల్కాపురం
స్వాగత్ మెస్ ప్యూర్‌వెజ్
ఫోన్ : 90329 58580

రాయపూడి
వేణుగోపాల రెడిమేడ్స్ ఫాన్సీ & హోమ్ నీడ్స్
ఫోన్ : 98483 83650

రాయపూడి
శ్రీ వేంకటేశ్వర ఫుడ్స్
రుచికరమైన భోజనం
ఫోన్ : 76759 70341

మందడం
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

## హస్పటల్స్

విజయవాడ
నవీన డెంటల్ & ఇంప్లాంట్ కేర్
7893187172

విజయవాడ
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

విజయవాడ
అష్రఫ్ మెటర్నిటీ & ఇ.ఎన్.టి
డా॥ రెహమాన్
ఫోన్: 0866-2475087

విజయవాడ
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

తుళ్ళూరు
శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ స్టోర్స్
ఫోన్ : 9849216110

మందడం
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
ఫోన్ : 8008685824

రాజధాని వార్తలు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల పుస్తకం రానుంది.
-9440662699

చినకాకాని
ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ & జనరల్ హాస్పిటల్
ఫోన్ : 08645-230101

విజయవాడ
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

## యూనివర్సిటీ

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ
ఫోన్ : 0863 2343000

ఐనవోలు
విఐటీ యూనవర్సిటీ
ఫోన్ : 0863 2370444

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
- మేనేజర్

# ఆటోనగర్‌లో అవినీతి !

**రాజధాని వార్తలు, విజయవాడ :** విజయవాడ జవహర్ ఆటోనగర్, ఎ.పి.ఐ.ఐ.సి కాలనీలో ఆటోనగర్‌లో పని చేసే కార్మికులకు సొంత ఇల్లు ఉండాలనే మంచి ఉద్దేశంతో ఎ.పి.ఐ.ఐసి.,ఎల్.టి.డి వారు కార్మికులకు సొంత ఇల్లు ఏర్పాటు చేసుకొనులకు అతితక్కువ ధరకు స్థలము కేటాయించినారు. కార్మికులకు గృహసముదాయము ఏర్పాటు చేయాలి అనే మంచి ఉద్దేశ్యంతో ది ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ కార్మికుల శ్రేయస్సు కొరకు, సొంత ఇంటి కల సాకారము చేయుటకు ప్రధాన భూమిక పోషించినది.

**జవహర్ ఆటోనగర్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కన్స్యూమర్ - కోఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ వారు లాభాపేక్ష లేకుండా ఇల్లు నిర్మించి, కార్మికుల శ్రేయస్సుకు పాటుపడవలసినది పోయి, ఈప్రాజెక్టులో భారీ అవినఅతి కుంభకోణము చేసినది. ఈ విషయమై ప్రశ్నించి, ప్రధాని భూమిక పోషించిన ది ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ సంఘాన్ని ప్రక్కకు తప్పించారని ఎటిఎ ఆరోపిస్తుంది.**

1) ఈ ప్రాజెక్టు లో సుమారుగా 60 కోట్ల కుంభకోణము జరిగినది.

2) 25 కోట్ల రూపాయలతో పూర్తి అయ్యే ప్రాజెక్టు అంచనాలను షుమారు 135 కోట్లకు పెంచినారు.

3) 4 లక్షల 50 వేల రూపాయలకు గృహ లబ్ధిదారులకు ఇవ్వవలసిన ప్లాట్లు అంచనా వ్యయము పెరిగిందని షుమారు 24 లక్షల 50 వేల రూపాయిల నుండి 36 లక్షల రూపాయిల వరకు గృహలబ్ధిదారులకు వరకు గృహలబ్ధిదారుల నుండి వసూలు చేసినారు.

4) అంచనా వ్యయము పెరిగినా షుమారుగా 12 లక్షలకు ప్లాటు పూర్తి అవుతుంది. ఈ లెక్కన వేసుకున్న ప్రాజెక్టు మొత్తం 60 కోట్ల రూపాయలకు మించదు. ఈ ప్రాజెక్టులో డబ్బులు మిగిలినవని ఒక్కొక్క సభ్యునికి ఒక లక్ష 50 వేల రూపాయల నుండి ఒక లక్ష 90 వేల రూపాయల వరకు తిరిగి ఇస్తున్నారు. ఈ లెక్కన 8 కోట్ల రూపాయలు మాత్రమే వాపసు చేస్తున్నారు. ఇంకనూ షుమారుగా 60 కోట్ల రూపాయలు లబ్దిదారులకు తిరిగి చెల్లించవలసి వున్నది.

5) 410 డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించినారు. 410 డబుల్ బెడ్ రూమ్‌లకు 24 లక్షల నుండి 36 లక్షల వరకు ప్లాట్లు కేటాయించి, వ్యాపారము చేసినారు. **ఇలా వసూలు చేసిన మొత్తం షుమారు 120 కోట్ల రూపాయల వరకు వుంటుంది.**

6) సింగిల్ బెడ్ రూమ్ 75 ప్లాట్లకు 16 లక్షల 50 వేల రూపాయల నుండి 22 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. ఈ మొత్తం సుమారు 15 లేక16 కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇవే ప్లాట్లు 2002 సం॥లో సింగింల్ బెడ్ రూమ్ 3 లక్షల 50 వేల రూపాయలు.

25-8-2004వ తేదీన భూమి పూజకు వచ్చిన అప్పటి మంత్రివర్యులు శ్రీ బొత్సా సత్యనారాయణ ఈ గృహ సముదాయ ప్రాజెక్టులో అవకతవకలు వున్నాయని ప్రకటించినారు.హౌసింగ్ ప్రాజెక్టుపై సమగ్ర విచారణ జరిపి, కార్మికులకు లబ్ధి చేకూర్చవలసినదిగా అదేశించటమైనది. అప్పటి ప్రభుత్వము హౌసింగ్ ప్రాజెక్టుపై విచారణ చేపడతారనే భయంతో అప్పటి జవహర్ ఆటోనగర్ మ్యూచువల్లి ఎయిడెడ్ కన్స్యూమర్ కో- ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ పాలకవర్గము ప్రభుత్వంపై కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చి, 2014 వరకు ఈ ప్రాజెక్టు ఆగిపోవటానికి కారకులు అయినారు. 2014 తరువాత తెలుగుదేశం ప్రభుత్వము తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత తిరిగి పావులు కదిపి కొంతమంది అధికారులు, రాజకీయ బడా టి.డి.పి. నాయకుల అండదండలతో హౌసింగ్ ప్రాజెక్టు





అంచనాలను షుమారు 135 కోట్లకు పెంచినారు.

2003వ సం॥లో హౌసింగ్ ప్రాజెక్టులో ఇంటి కోసం డబ్బులు కట్టిన గృహ లబ్ధి దారులకు భయభ్రాంతులకు గురిచేసి, అంచనాలు పెరిగినాయి అని పెంచిన ధరలు కట్టించటమైనది. పెంచిన ధరలు కడితే ఇల్లు వస్తుందని లేకపోతే రాదని భయపెట్టించి, ఇంటి గురించి ఎస్టిమేట్ వివరణ అడిగితే వివరణ చెప్పకుండా డబ్బులు మిగిలితే వాపసు చేస్తాము అని నోటి మాట ద్వారా తెలియజేయటమైనది. గత్యంతరము లేని కార్మికులు పెంచిన ధరలు చెల్లించుట జరిగినది. కార్మికులు అప్పులు తెచ్చి ఇంటికి 24 లక్షల 50 వేల రూపాయిల నుండి 36 లక్షల రూపాయల వరకు డబ్బులు చెల్లించటం జరిగినది. కార్మికులు మిగిలిన డబ్బులు అడగ్గా రూ. 1,90,000/-లు వస్తాయి అని చెప్పి, వడ్డీలు అని ఆలశ్యముగా కట్టినారని చెప్పి కొంత డబ్బులు మాత్రమే తిరిగి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.

కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్ 1050 అ॥లలో ఇంటి నిర్మాణమునకు సుమారుగా 12 నుండి 13 లక్షల ఖర్చు అవుతుంది. కె.ఎం.సి. వారికి 69.92 లక్షలకు కాంట్రాక్టు ఇచ్చినట్లు తెలియవచ్చినది. లెస్ టెండర్లు వలన 9 కోట్లు తిరిగి వచ్చాయని తెలిసింది. 60 కోట్లకు ప్రాజెక్టు పూర్తి అవుతుంది. సుమారుగా 140 కోట్లు వసూలు చేసినారు.ఎ.పి.ఐ.ఐ.సి.లి., అతి తక్కువ ధరకు పేద కార్మికులకు స్థలము గజము 2200/- రూపాయిలకు ద్వారా ఇచ్చినారు. పేద కార్మికులకు లాభా పేక్ష లేకుండా ఇల్లు ఇవ్వవలసిన దానిని భారీ కుంభకోణం ద్వారా60 కోట్లు అక్రమార్జన ద్వారా ఆర్జించినారు.

2014లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత ప్రభుత్వ అండదంలతో ఎ.పి.ఐ.ఐ.సి. లిమిటెడ్‌లో కొందరి అధికారులను భయభ్రాంతులను చేసి, ప్రశ్నించే ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్‌ను ప్రక్కను పెట్టి పేద కార్మికుల ఇంటి నిర్మాణములో భారీ అవినీతికి శ్రీకారం చుట్టినారు.

నీతి, నిజాయితీకి మారుపేరు, రాజన్న రాజ్యములో జగనన్న పాలనలో న్యాయము జరుగుతుందని ఆశతో ఈ లేఖ ద్వారా మీకు అంటే ఏపీఐఐసీ వారికి తెలియజేసుకుంటూ, దీనిపై సమగ్ర న్యాయవిచారణ సత్వరము జరిపి పేద కార్మికులు, చేతి పనులు చేసుకునే కార్మికులకు న్యాయము చేయవలసినదిగా గృహ లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చవలసినదిగా ది ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ కొరుకుంటుంది.

# ప్రోత్సాహం యువతకు అవసరం



**రాజధాని వార్తలు, అమరావతి :** విజయ్‌సాయి రెడ్డి ఈ పెరు బాడ్మింటన్ గుంటూరు రంగంలో తెలియని వాళ్ళ వుండరేమో. చూడడానికి చాలా సింపుల్ గా కనపడే ఒక సదాసీదా ఉండి కనపడని ప్రతిభ అతని సొంతం. పిల్లలకు, యువతకు ఆటలు ఎంత ముఖ్యమో విజయ్‌ని చూస్తే సంపూర్ణంగా అర్థమవుతుంది. బహుశా ఇష్టపడి నేర్చుకుంటే ఎంత కష్టమైన ఇష్టంగా చేయొచ్చు అన్న వాక్యం మనం ఎపుడు వింటూనే ఉంటాము. కాకపోతే ఇపుడు విజయ్ ని చూస్తే ఆవాక్యం ఎంత నిజమో నిర్వచనంగా నిలిచారూ. ఇతను బాడ్మింటన్ రెండు వేల పదిహేనులో మొదలు పెట్టిన తక్కువ సమయంలోనే ఎన్నో బహుమతునలను, అభినందనలు గెల్చుకున్నారు. విజయ్ అంటె ఒక చక్కటి బాడ్మింటీన్ ప్లేయర్‌గా అందరి మన్నల్ని పొందడం గమనార్హం. ఇతను తక్కువ కాలంలో నే డిస్ట్రిక్ట్ డబుల్స్ రన్నర్‌అప్‌గా, అల్ ఇండియా టోర్నమెంట్స్ ఆడి నాలుగు బహుమతులు గెలిచారు,సీనియర్ నేషనల్ విజయవాడలో, సీనియర్ నేషనల్ హైద్రాబాద్‌లో ప్రీతిష్టత్మకమైన టోర్నమెంట్స్ ఆడి ప్రతిభను చాటాడు. 2018 లో సీఎం ట్రోఫీలో కూడా విన్నర్‌గా నిలిచి ఎంతో మంది యువకులకు మార్గంగా నిలిచాడు.ఐతే విజయ్ కి కూడా ప్రోత్సాహం అవసరం ఈ స్థాయిలో ఉండడానికి తల్లితండ్రులు,రవిస్పోర్ట్స్ వారు, కోచ్ శ్రీకాంత్ చాలా చేయూత ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. విజయ్ ఆటలోనే కాదు ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు.

దేశం కోసం ఆడాలంటే గవర్నమెంట్, బాడ్మింటీన్ సంస్థలు ప్రోత్సాహం చూపించాల్సిన అవసరమా ఎంతో ఉంది.

**- కిరణ్ కుమార్ గుంటూరు**

# ఈకేవైసీ మరింత ఈజీ...

**రాజధాని వార్తలు, విజయనగరం :** విజయనగరం గంటస్తంభం: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు రాయితీపై సరుకులు సరఫరా చేసున్న విషయం తెలిసిందే. లబ్ధిదారులు రేషన్‌డిపోలో బయోమెట్రిక్ వేసి సరుకులు తీసుకుంటున్నా రు. ఇకపై ఇంటింటికి సరుకులు సరఫరా చేయాలని... అంతేగాకుండా నాణ్యమైన బియ్యం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో సరుకులు అత్యంత పారదర్శకంగా పేదల కు సరఫరా చేసేందుకు ప్రతి లబ్ధి దారుడి వేలిముద్రలను ఈకేవైసీ ద్వా రా సేకరిస్తున్నారు. గతంలో ప్రజా సాధికార సర్వే సమయంలో ఈకేవైసీ చేశారు. కానీ అప్పట్లో కుటుంబంలో అందరూ వేలిముద్రలు నమోదు చేయించుకోలేదు. ఇప్పుడు వారందరూ నమోదు చేయించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి గ్రామం, పురపాలక వార్డులో రేషన్‌డిపోల్లో ఈకేవైసీ కార్యక్రమం చేపట్టారు. డీలర్ వద్ద ఉన్న ఈపాస్ యంత్రంలో నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. అయినా లబ్ధిదారులు ఎవరూ ముందుకు రావడం లేదు. జిల్లాలో ఒకటో తేదీ నాటికి 1,65,880మంది ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉండగా.. ఇంకా సుమారు లక్షమంది అవకాశాన్ని వినియోగించుకోలేదు.



అన్న జగన్‌కు రాఖీ కడుతున్న షర్మిల



స్వాతంత్ర్య దినోత్సవం రోజున కృష్ణా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ నుండి ప్రసంశా పత్రం అందుకుంటున్న సమాచార శాఖ అసిస్టెంట్ ప్రసాద్



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముస్తాబయిన ఆంధ్రప్రదేశ్ సచివాలయం



ఎస్‌ఆర్‌ఎం యూనివర్శిటీ అమరావతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## 'సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం'

**రాజధాని వార్తలు, విజయవాడ :** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి గర్తింపు ఇవ్వడాన్ని ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలో ఉండగా ఆయన సంతకం లేకుండా కొంతమంది అధికారులు రహస్యంగా గుర్తింపు ఇచ్చారని ఆరోపించారు. గుర్తింపు ఇచ్చిన అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునేలా చేస్తామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో సంఘం




రోసా నిబంధనలను అనుసరించి ఎన్నికల ద్వారా నిర్వహణ సభ్యుల నియామకం చేపడుతుందని తెలిపారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రోసా నిబంధనలు పాటించకుండా జీవో 103 ద్వారా గుర్తింపుకు ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వడాన్ని ఖండించారు. ప్రభుత్వం సంఘాలకు గుర్తింపు ఇవ్వడానికి తప్పనిసరిగా ఏపీ సివిల్ సర్వీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ రాష్ట్ర స్థాయి కమిటీ లో చర్చించాలని పేర్కొన్నారు. స్టాఫ్ కౌన్సిల్ లో ఎటువంటి సమాచారం లేకుండానే దొడ్డిదారిన 103 జీవోతో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘానికి గుర్తింపు ఇచ్చారని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే జీవో 103 రద్దు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.'సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం'

## 'వరదలతో బురద రాజకీయాలా?'



**రాజధాని వార్తలు, గుంటూరు :** ఒకవైపు వరద వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే తెలుగుదేశం నాయకులు మాత్రం వరదలతో బురద రాజకీయాలు చేస్తున్నారని మంత్రి మోపిదేవి వెంకటరమణ విమర్శించారు. రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లోని వరద ప్రభావం ఉన్న లంక గ్రామాల్లో కలెక్టర్ శామ్యూల్ ఆనంద్, ఎమ్మెల్యే మెరుగు నాగార్జునతో కలసి మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం నాయకుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వరద బాధితులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా పనిచేస్తున్నామని, ఏడు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ముంపు గ్రామాల ప్రజలను తరలిస్తున్నామని పేర్కొన్నారు. లంక గ్రామాల్లో నివాసం ఉంటున్న వారికి మంచినీరు ఆహార ప్యాకెట్లను పంపిస్తున్నాం. వరద తగ్గిన తర్వాత వచ్చే పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు.

## ముంపు ప్రాంతాల్లో ఏపీ గవర్నర్ ఏరియల్ సర్వే



**రాజధాని వార్తలు, విజయవాడ:** కృష్ణా, గుంటూరు జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంతాలను శనివారం గవర్నర్ బిస్వభూషన్ హరిచందన్ ఏరియల్ సర్వే ద్వారా పర్యవేక్షించారు. కృష్ణానదిలో వరద ప్రవాహం, నీట మునిగిన లంక గ్రామాలను పరిశీలించారు. వరద నివారణ చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. వరద పోటెత్తడంతో అధికారులు ఇప్పటికే హై అలర్ట్ ప్రకటించారు. వరద నేపథ్యంలో రెండు జిల్లాల్లోనూ సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఎగువ నుంచి వస్తున్న వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అధికారులు మందుజాగ్రత్తగా సహాయక చర్యలు చేపడుతున్నారు.

## పోలవరం రివర్స్ టెండర్ నోటిఫికేషన్ జారీ



**రాజధాని వార్తలు, అమరావతి :** పోలవరం ప్రాజెక్ట్ రివర్స్ టెండరింగ్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శనివారం నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం రూ.4987.5 కోట్ల వ్యయంతో రివర్స్ టెండరింగ్‌కు నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నెల 19వ తేదీ నుంచి బిడ్లను స్వీకరించనుంది. వచ్చే నెల 19 వరకూ బిడ్ దాఖలుకు తుది గడువు. టీడీపీ హయాంలో ఇంజనీరింగ్ పనుల్లో జరిగిన అక్రమాలను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పోలవరం పనులపై విచారించిన నిపుణుల కమిటీ రూ.3,128.31 కోట్ల మేర అవినీతి జరిగినట్లుగా నిర్ధారించింది. ఈ నేపథ్యంలో నిపుణుల కమిటీ సిఫార్సు మేరకు రివర్స్ టెండరింగ్‌కు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. పోలవరం ప్రాజెక్ట్‌లో హెడ్స్ వర్క్ మిగిలిన పనులకు 1,887.5 కోట్ల రూపాయలకు, హైడెల్ ప్రాజక్ట్ 3,100 కోట్ల రూపాయలకు కలిపి నోటిఫికేషన్ విడుదలైంది. 2014 లో ట్రాన్స్ ట్రాయ్ కంపెనీ కాంట్రాక్ట్ తీసుకున్న మైనస్ 14 శాతంకు స్టాండెడ్ సర్వీస్ రేట్లు కలిపి 4987.5 కోట్ల రూపాయలకు ఏపీ సర్కార్ నోటిఫికేషన్ ఇచ్చింది. రివర్స్ టెండరింగ్ నోటిఫికేషన్ సోమవారం నుంచి ఈ-టెండరింగ్ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి రానున్నట్లు పోలవరం ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

### పీపీఏ సీఈవో అభిప్రాయాలపై స్పష్టత ఇస్తాం

కాగా సెప్టెంబరులోగా కొత్త కాంట్రాక్టర్‌ను ఎంపిక చేసి నవంబర్ మొదటి వారం నుంచి శరవేగంగా పనులు చేపట్టి రెండేళ్లలోగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి, జాతికి అంకితం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పోలవరం పనులపై టెండర్ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. పోలవరం ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామన్నారు. ఇక పీపీఏ సీఈవో వ్యక్తం చేసిన అభిప్రాయాలపై స్పష్టత ఇస్తామని మంత్రి తెలిపారు. రివర్స్ టెండరింగ్‌తో ఖజానాకు ఆదాయం వస్తుందని అన్నారు.

## ఆరోపణలపై నిగ్గు తేలుస్తాం: పృథ్వీరాజ్



**రాజధాని వార్తలు, తిరుపతి :** శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్‌లో గతంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపిస్తామని ఆఛానల్ చైర్మన్ పృథ్వీరాజ్ తెలిపారు. ఆయన శనివారమిక్కడ మాట్లాడుతూ.. భక్తి ఛానల్ అక్రమాల మీద చాలా ఆరోపణలు ఉన్నాయని, వాటన్నింటినీ నిగ్గు తేలుస్తామని స్పష్టం చేశారు. అలాగే కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఇందుకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఒప్పిస్తామని పృథ్వీరాజ్ పేర్కొన్నారు. సీఎం కాళ్లు పట్టుకుని అయినా ఎస్వీబీసీలో పనిచేస్తున్న 286 మంది ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇక సినిమా పరిశ్రమలోని కొందరు.. జగన్ ప్రభుత్వంపై నిందలు వేయడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యానించారు. అనవసరపు మాటలు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరిం చారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడనన్న పృథ్వీరాజ్.. ఎస్వీబీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటన తన ఓటర్ కార్డుతో పాటు ఆధార్‌ను తిరుపతికే మార్చుకున్నట్లు చెప్పారు.

రాజధాని వార్తలు దినపత్రికకు గుంటూరు, కృష్ణా జిల్లాల్లో మండల రిపోర్టల్లు కావలేను, సంప్రదించండి
ఫోన్ : 9440662699, 7680994755







Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2019-21, Cell 94406 62699, Email : rajadhanivartalu1@gmail.com